

నాకు గురువులు ఇద్దరు –
పేదరికం, కుల మత భేదం.
- గుర్రం జాషువా

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 21 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 29-11-2020 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో 'మన జనసేన- మన కుటుంబం' సన్నాహక మీటింగ్



భీమిలి ( జనస్వరం ) : భారీ వర్షం పడుతున్నా కూడా స్థానిక కుటుంబాలను జనసేన తో మమేకం చేసే కార్యక్రమం 'మన జనసేన- మన కుటుంబం' సన్నాహక మీటింగ్ కు హాజరైన 7వ వార్డు ముఖ్య నాయకులు. ఇదే దృఢ నిశ్చయంతో ముందుకు సాగుదాం, భీమిలిలో జనసేన జండా రెపరెపలాడేలా చేద్దాం అని భీమిలి ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని ( వివరాలు 3 లో )

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు & భారీ బహిరంగ సభ



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విశాఖ పశ్చిమ నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ పీలా రామకృష్ణ గారి అధ్యక్షతన, 60వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ మొజ్జాడ చంద్ర మౌళి గారి ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డ్ లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ గారు, జనసేన- బీజేపీ సమన్వయ కర్త ( వివరాలు 4 లో )

## మంత్రాలయం మఠం భూములు... ఆస్తుల వేలాన్ని వ్యతిరేకిస్తున్నాం...



న్యూస్ ( జనస్వరం ) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి సంబంధించిన 208 ఎకరాల భూమిని వేలం ద్వారా విక్రయించాలనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. దేవాదాయ శాఖకు చెందిన భూములకు ప్రభుత్వం కేవలం ట్రస్టీగా మాత్రమే వ్యవహరిస్తూ ఆస్తులను సంరక్షించాలి తప్ప అమ్ముకోవడానికి వీలు లేదు. దీనికి సంబంధించి హైకోర్టు తీర్పు కూడా ఉంది. ప్రజల దగ్గర నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం వల్లే తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తుల విక్రయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మే 25వ తేదీన టీటీడీ ఆస్తుల విక్రయాన్ని నిలుపుదల చేస్తూ జి.ఓ. 888ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిలుపుదల ఉత్తర్వులనే రాష్ట్రంలోని అన్ని ఆలయాలు, మఠాల ఆస్తులకు వర్తింపచేయాలి. ధర్మ పరిరక్షణకు ఉద్దేశించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ - పాలకుల ఒత్తిళ్లకు తలొగ్గితేనే ఇలాంటి వేలం, విక్రయం ప్రకటనలు వస్తాయి. దాతలు ఇచ్చిన ఆస్తులను నడి బజారులో అమ్మకానికిపెడితే... మనోభావాలు దెబ్బతిన్న భక్తుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది. దాతలు ఏ లక్ష్యంతో అయితే భూములు ఇచ్చారో దానికి మాత్రమే వినియోగించాలి. దేవాలయ ఆస్తులకు ధర్మకర్తలుగా ఉండాల్సిన పాలకులు తామే యజమానులం అనుకోవద్దు.

## మైలవరం నియోజకవర్గంలో గొల్లపూడి జనసేనపార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు



కృష్ణా ( జనస్వరం ) : మైలవరం నియోజకవర్గంలో గొల్లపూడి జనసేనపార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిన ఇంచార్జ్ అధికార ప్రతినిధి అక్కల రామమోనరావు గాంధీ గారు జనసేనపార్టీ గ్రామ అధ్యక్షులుగా ధర్మారావు గారిని ఎన్నిక చేశారు. కమిటీ సభ్యుల మొత్తం 25 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. గాంధీ గారు మాట్లాడుతూ రాష్ట్రం వైసీపీ అరాచక పాలన చూస్తుంటే ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. సుమారు 80లక్షలు కుటుంబాలు ఇసుక దొరక్క రోడ్డున పడ్డారు రాష్ట్రం లో అభివృద్ధి లేదు మాకు సంక్షేమ పథకాలు వద్దు మాకు పని చూపించండి అని ప్రజలు అడుగుతున్నారు. సరైన రహదారులు లేవు, అభివృద్ధి లేదు, కొత్తగా పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని గాంధీ గారు ఘాటుగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో 200 మంది జనసేనపార్టీ కార్యకర్తలు మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మన ఊరు- మనసేన కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర జనసేన నాయకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఈరోజు జనసేన నాయకులు క్రాంతి శ్రీ గారు ఆధ్వర్యంలో కల్కినగర్, విజయనర్సింగ్ కాలేజ్ లో జనసేన కార్యకర్తలు, మరియు నాయకులు సమక్షంలో, మన ఊరు - మనసేన అనే కార్యక్రమ నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా విద్యార్థులు యొక్క ఆలోచనలు మరియు సమస్యలు అలాగే సమాజంలో వాళ్ళ పాత్ర అలాగే ముఖ్యమైన అనేక అంశాల్లో చర్చా వేదికలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన 2021 సంవత్సరం పోస్టర్ ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ Dr సందీప్ పంచకర్ల గారు, పాతపట్నం ఇంచార్జ్ గేదెల చైతన్య గారు, dr విశ్వక్సేన్ గారు చేతులు మీదగా ఆవిష్కరించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ గ్రామ గ్రామాన ( వివరాలు 4 లో )

## మంత్రాలయం మఠం భూముల ఆస్తుల వేలాన్ని వ్యతిరేకిస్తున్నాం : జనసేన ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖగౌడ్



కర్నూలు ( జనస్వరం ) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి పై భక్తులు ఎంతో భక్తితో భూములు మఠం అభివృద్ధికి ఇస్తే వేలంపాటలో అమ్మడం ఏంటని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికార ఛైర్మన్ రేఖగౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేఖగౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలోని గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని పది గ్రామాల్లో ఉన్న మంత్రాలయం భూములను విక్రయించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యడం, ఆస్తుల వేలాన్ని వెయ్యడం జనసేనపార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. మంత్రలయంలోని రాఘవేంద్రస్వామి మఠంకు చెందిన 208.51 ఎకరాల భూములను విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేలం ప్రకటన ఇవ్వడం దారుణమన్నారు. మఠానికో విధానాన్ని అవలంభించేలా హిందూ ధర్మానికి చెందిన భూములను వేలం వేసే హక్కు ప్రభుత్వానికి లేదని తీసుకున్న నిర్ణయాన్ని ( వివరాలు 3 లో )

## క్యాన్సర్ వ్యాధితో మరణించిన జనసైనికుడు దీపక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



దెందులూరు ( జనస్వరం ) : దెందులూరు నియోజక వర్గం అమ్మ పాలెం గ్రామంలో, మన జనసేన పార్టీ కార్యకర్త కర్రి దీపక్ గత వారం రోజుల క్రితం క్యాన్సర్ వ్యాధి కారణంగా దూరం అయ్యాడనీ తెలిసి జనసేన నాయకులు బాధపడ్డారు. జనసేన పార్టీ తరపున ఆయన తండ్రి గారిని కలిసి ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకుల అందించి తనకు ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు, పల్నాటి సాగర్ మరియు జనసైనికులు. జనసేన నాయకులు మాట్లాడుతూ దీపక్ హాస్పిటల్ లో చేర్పించినప్పుడు ఆయన కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని సహాయం కోరగా వారి నుండి ఎటువంటి సహాయం అందలేదు అని దీపక్ తండ్రి గారు బాధపడ్డారు. సహాయం చేసిన జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం కనీసం ఇప్పుడు అయిన దీపక్ కుటుంబాన్ని ఆదుకోవాలని జన సేన నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.

## సంపాదకీయం

# మాతృభాషలో విద్యా బోధన – ఆవశ్యకత

పిల్లలకు విద్యాబోధన మాతృభాషలో చేయాలా లేక ఇంగ్లిష్ మీడియంలోనా? ఈ అంతులేని చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. కర్ణాటక కూడా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా, ఈ విద్యా సంవత్సరం నుండే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించటానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. దీంతో ఈ అంశం మరోసారి వివాదాంశంగా మారి చర్చకు కారణమైంది.

### మాతృభాష అంటే ఏమిటి? :

శిశువు తాను పుట్టినప్పటి నుండి తన తల్లిదండ్రులు మరియు ఇరుగుపొరుగు వారి నుండి ఏ భాషను వింటూ, ఏ ఇబ్బంది లేకుండా తన్మయత్వంగా నేర్చుకుంటూ ఉంటాడో, ఆ భాషను మాతృభాషగా పరిగణించవచ్చు. మనం మొట్టమొదట నేర్చుకునేదీ, బాగా ఎక్కువగా మాట్లాడేదీ, ఎక్కువ సందర్భాల్లో వినియోగించేదీ, భావావేశ, లేదా హృదయానుగత సంబంధం కలిగినదీ, లెక్కించడం, ఆలోచించడం, కలలు కనడం లాంటి వాటికి ఉపయోగించేదీ మాతృభాష. ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు ఏ విజ్ఞాన శాస్త్రం నేర్చుకోవడానికైనా, పరాయిభాష నేర్చుకోవడానికైనా మాతృభాషా మాధ్యమమే సరైనదని చెబుతున్నారు. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. చైనా, పిల్లలకు తొమ్మిది సంవత్సరాల వయసు లేదా మూడవ గ్రేడ్ లో పరాయి భాషను, బోధనా భాషగా ప్రవేశ పెడుతోంది.అది కూడ వారానికి రెండు గంటలు మాత్రమే. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. యునెస్కోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర, వర్తమానం అదే చెబుతున్నాయి. వస్తూత్పత్తిలో అత్యధికాభివృద్ధిని సాధించిన జపాన్ అత్యున్నత స్థాయి వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలుచేస్తోంది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది.

అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్‌బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ఒక జాతి నాగరికతను, సంస్కృతిని, ప్రజాజీవనాన్ని భాష ప్రతిభింబిస్తుంది. భాష కేవలం భావవ్యక్తీకరణ, భావ ప్రకటన సాధనంగానేకాక, భావాలను సమైఖ్యపరిచి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించటానికి దోహదం చేస్తుంది. పరిపాలన నిర్వహించడానికి ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా అత్యధిక సంఖ్యాకులు మాట్లాడేభాష, అధికారభాష అవుతోంది. అటువంటి అధికారభాషగా మాతృభాష ఉంటే ఇంకా మంచిది, .




### బోధన మాధ్యమంగా మాతృభాషప్రయోజనాలు:

పిల్లలు మరింత మెరుగ్గా తొందరగా అవగాహన చేసుకొని నేర్చుకుంటారు. పాఠశాలలో ఎక్కువగా గడపడాన్ని పిల్లలు ఆనందిస్తారు. పిల్లలలో అత్మనిబ్బరం పెరుగుతుంది మాతృ బాషలో విషయాన్ని వ్యక్తం చేయడం, బోధించడం, అభ్యసించడం సులభం. మాతృభాషలో అధ్యయనం వల్ల కంఠస్థం చేయకుండా భావాలను గుర్తుపెట్టుకొని రాయవచ్చు. మాతృభాషలో విధ్యార్థి స్వయంగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొంటాడు. మాతృభాష మాధ్యమం వల్ల దేశీయ భాషలు అభివృద్ది చెందుతాయి. మాతృభాష మాధ్యమం వల్ల అధ్యయనం చురుకుగా సాగుతోంది. సామాజిక స్పృహ పెంపొందుతుంది. పిల్లలు అదే పాఠశాలలో ఎక్కువ కాలం (పదేపదే పాఠశాలలు మారకుండా) చదవటానికి ఇష్టపడతారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం పెరుగుతుంది. పాఠశాల కృత్యాలలో తల్లిదండ్రుల సహకారం పెరుగుతుంది. మాతృభాష మాధ్యమంలో విధ్యార్థులకు అభ్యసనం క్రీడలాతోచి మానసికశ్రమ, అలసట లేకుండా ఉల్లాసంగా వివిధ విషయాలను సులభంగా నేర్చుకుంటారు. మాతృభాషా మాధ్యమంలో చదవడంవల్ల ఆ భాషకు తగిన గౌరవం కల్పించిన వారమవుతాం.

కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్ (సిఆర్ఎస్) ఆర్టికల్ 29, 1ఓ సెక్షన్ 269లో ఆర్టికల్ 29 ప్రకారం మాతృభాషలోనే నేర్చుకునే తెలివితేటలు ఎక్కువగా వుంటాయని స్పష్టం చేశారు. అందుకని దాని ద్వారా ప్రపంచంలోకి చూసే హక్కు పిల్లలందరికీ వుందని నిర్ధారిస్తున్నాయి. ఏ భాషని మాధ్యమంగా విద్య గరిపించాలనుకుంటున్నామో ఆ భాషని ముందు క్షుణ్ణంగా నేర్పాలి. అందుకు పిల్లలకున్న భాషాపర హక్కుని గుర్తుంచుకోవాలి. డాకర్ ఫ్రేమ్ వర్క్ ఫర్ యాక్షన్ (2000) వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ (1990) యునెస్కో లాంటి సంస్థలు పిల్లల భాషాపర హక్కుని తెలియజేస్తున్నాయి. మాతృభాషలో చదువు చెప్పడం, పిల్లలకు వాళ్ల జాతి సంస్కృతుల్ని చెప్పడం కూడా అంటున్నారు భాషా శాస్త్రజ్ఞులు. ఇలా ఎందరో పరిశోధకులు, శాస్త్రజ్ఞులు మాతృభాషా ప్రాధాన్యాన్ని చెబుతున్నారు పాఠశాలలో ప్రారంభ దశలో ఈ విషయాల్ని మిగతా పరిశోధనలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యాబోధనా పద్ధతుల్ని నిర్మించాలి. తల్లిదండ్రులు కూడా ఆ దిశలోఆలోచించాలి.

### పరభాషల్లో శిక్షణ:

అభ్యాసకుని మొదటి భాష (మాతృభాష) ద్వితీయ భాష నేర్చుకోవటం లో ముఖ్య కారకం. మొదటి భాష, రెండవ భాష నేర్చుకోటంలో చేతనంలో గాని, ఉపచేతనంలో గాని ఒక వనరుగా సహకరిస్తుంది. మొదటి భాష cotributing factor గా ఉంటే, రెండవ భాష development factor గా ఉంటుంది మాతృ భాషలో చదవడమూ, రాయడమూ వచ్చాక, ఇంకే భాషనైనా నేర్చుకోవడం పెద్ద కష్టం కాదు. అవసరాన్నిబట్టీ, ఇష్టాన్ని బట్టీ, అవకాశాన్నిబట్టీ ఇతర భాషలు నేర్చుకుంటాం. ప్రస్తుతం (గత రెండు వందల ఏళ్లుగా) మన దేశపు విద్యావంతులకి ఇంగ్లీషు పట్ల, కూపర్ అనే భాషా శాస్త్రజ్ఞుడి మాటల్లో చెప్పాలంటే 'ఆకలి' (హంగర్), 'అశ్లీలమైన వ్యామోహం' (ఇండీసెంట్ హంగర్) పెరిగిపోయింది. ఈ ఇంగ్లీష్ "యావ" మన దేశంలో ఎనభైవ దశకం చివరిలో, తొంభైవ దశకం ప్రారంభంలో మరింత ఉధృతం అయ్యింది. దీని వలన ఇంగ్లీషు వస్తే చాలు పెద్దపెద్ద జీతాలతో ఉద్యోగాలు వచ్చేస్తాయనే భ్రమలూ ఉన్నాయి. ఇంగ్లీషు మాట్లాడే దేశాల్లో కూడా నిరుద్యోగం విస్తృతంగా ఉందనే నిజాన్ని గుర్తించనంత భ్రమలో నేటిసమాజం, ప్రజలు ఉన్నారు.

### ఆంగ్ల మాధ్యమ విద్య :

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. గత విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి వరకు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమాన్ని తీసివేసి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలకు శ్రీకారం చుట్టింది. పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమమే అయినప్పటికీ తెలుగు కూడా పాఠ్యాంశం గా ఉంటుంది. ఈ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ అంతా తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. ప్రజా వ్యతిరేకతతో పాటు మరికొన్ని సాంకేతిక కారణాలను దృష్టిలో పెట్టుకుని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయి వరకు పూర్తి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసి ఏడాదికి ఒక తరగతి చొప్పున ఆంగ్ల మాధ్యమాన్ని పెంచుకుంటూ పోవాలని ఏపి ప్రభుత్వం నిర్ణయించింది. శాస్త్రీయ అధ్యయనం లేకుండా తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా రద్దు చేసి, తెలుగు మాధ్యమంలో విద్యాభ్యాసం చేస్తున్న 26 లక్షల మంది విద్యార్థులపై ఆంగ్ల మాధ్యమాన్ని బలవంతంగా రుద్ది, నిర్బంధం చేస్తూన్న ఈ నిర్ణయాన్ని కూడా అనేకమంది వ్యతిరేకిస్తున్నారు. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమంలోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. నిరుద్యోగానికీ, ఆయా దేశ ప్రభుత్వాలు అనుసరించే ఆర్థిక విధానాలకీ ఉన్న సంబంధాన్ని గుర్తించలేని అమాయకత్వం విడనాడాలి, ప్రతిభకు తప్ప భాష ప్రాతిపదికగా ఉద్యోగాలిచ్చే ప్రాధాన్యం ఉండదు, అని గుర్తించాలి.

ప్రసిద్ధ నటుడు బల్రాజ్ సాహనీ (పంజాబీ) విశ్వకవి రవీంద్రుణ్ణి ఉడికించడం కోసం సంభాషణకు దిగాడు. టాగూర్ అడిగారు, 'ఇంతకీ నీదేభాష?' 'పంజాబీయే గానీ, అందులో చెప్పు కోదగిన సొగసు లేదు. అందుకనే ఇంగ్లిష్ రాస్తాను' అన్నాడు బల్రాజ్. 'నీవు పంజాబీని కించపరుస్తావా? గురునానక్ లాంటి మహాకవిని, గ్రంథకర్తను పంజాబీ భాషా సౌందర్యానికి హారతులందించిన విశిష్ట వ్యక్తిని కాదంటావా? తప్పు తప్పు. ఎంత ఇంగ్లిష్‌లో రాసినా నీది పంజాబీ మాధుర్యం సోకగల రచన కాదు. నా రచనలన్నీ మొదట బెంగాలీలోనేగానీ, ఇంగ్లిష్‌లో కాదు. నేను బెంగాలీ నుంచే ఇతర భాషల వారి కోసం ఇంగ్లిష్‌లో చేస్తానేగానీ.. ఎంత లేదన్నా తల్లిభాష తల్లిభాషే, పరాయి భాష ఎంత తురాయి కట్టుకున్నా పరాయిదే సుమా!'' అన్నాడు విశ్వకవి. మాతృభాష లో వ్యక్తీకరణకు ఉన్న ప్రాధాన్యత అటువంటిది. సుప్రసిద్ధ అమెరికన్ భాషా శాస్త్రవేత్త నోవం చామ్స్కి వాదన ప్రకారం విద్యార్థికి 15 నుండి 20 సంవత్సరాల వరకు మాతృ భాషలో బోధన జరిపిన తరువాత మాత్రమే ఎదైనా ఇతర భాష భోధనభాషగా ప్రవేశ పెడితే అతడు తన అభ్యసనను సులభంగా సాగించగలడు. Indian education will collapse if, Mother tongue is not as a medium of Instruction అంటున్న ప్రొఫెసర్ జోగా సింగ్ (Professor, Punjabi University, Punjab) వంటి పెద్దల మాటలను పెడ చెవిని పెట్టకుండా, బోధనా భాషగా, మాతృభాష అమలుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలి.

" మాతృభాష బోధన ద్వారా గరపని (నేర్పని) ప్రాథమిక విద్య అసలు విద్యే కాదు "

– మహాత్మా గాంధీజీ

By
ఆర్. ఎ. స్వామి
ట్విట్టర్ ఐడి : @Ego_id5050

### సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో 'మన జనసేన-మన కుటుంబం' సన్నాహక మీటింగ్

( మొదటి పేజీ తరువాయి )

అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, 7 వార్డు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జోరుగా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం



పశ్చిమగోదావరి ( జనస్వరం ) : రాష్ట్రంలో జోరుగా జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కొనసాగుతోంది. ఆచంట నియోజకవర్గంలో పెద్ద మల్లం గ్రామంలో మచేనమ్మ దేవస్థానంలో ఆచంట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, నరసాపురం జనసేన పార్టీ పార్లమెంట్ చైర్మన్ శ్రీ చేగొండి సూర్యప్రకాష్ గారు, ఆచంట నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆచంట నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉభయ గోదావరి సంయుక్త పార్లమెంటరీ కమిటీ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు కార్యకర్తలు క్షేమంగా ఉండాలని జనసేన కార్యకర్తలకు జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ప్రమాదవశాత్తు హాస్పిటల్ 50 వేల రూపాయలు జీవిత బీమా కింద ఐదు లక్షల రూపాయలు రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం అధినేత పవన్ కళ్యాణ్ గారు కల్పించారు. మరే ఇతర పార్టీలు లేని విధంగా పవన్ కళ్యాణ్ గారు కల్పించిన అవకాశాన్ని కార్యకర్తలు అందరూ వినియోగించివలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రాలయం మఠం భూములు ఆస్తుల వేలాన్ని వ్యతిరేకిస్తున్నాం : రేఖా గౌడ్

( మొదటి పేజీ తరువాయి )

ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయశాఖకు చెందిన భూములకు ప్రభుత్వం కేవలం ట్రస్టీగా మాత్రమే వ్యవహరించి ఆస్తులను సంరక్షించాలే తప్ప అమ్ముకోవడానికి విలులేదన్నారు. గతంలో టీటీడీ ఆస్తుల విక్రయాన్ని సంబంధించి ప్రజల దగ్గర నుంచి వచ్చిన వ్యతిరేకత మరిచిపోయారా అని గుర్తుచేశారు. దేవాలయ ఆస్తులకు ధర్మకర్తలుగా వుండాల్సిన పాలకులు తామే యజమానులు అనుకోవద్దని అన్నారు. ధర్మ పరిరక్షణకు ఉద్దేశించిన దేవాదాయ ధర్మాదాయశాఖా పాలకుల ఒత్తిళ్లకు తల్లొగ్గితేనే వేలం విక్రయం ప్రకటనలు వస్తాయని దాతలు ఇచ్చిన ఆస్తులను నడి బజారులో అమ్మకానికి పెడితే మనోభావాలు డెబ్బతిన్న భక్తుల, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఢిల్లీశ్వరావు కుటుంబానికి రూ. 11,000 వేల ఆర్థిక సహాయం అందించిన జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆముదాలవలస నియోజకవర్గం, అప్పలపేట గ్రామంలో రోడ్ ప్రమాదానికి గురైన మన జనసైనుకుడు యడ్ల ఢిల్లీశ్వరావు గారికి కొత్తకోట నాగేంద్ర గారి ఆధ్వర్యంలో మన జనసైనికులు అందరూ కలిసి కట్టుగా వెళ్లి, వాళ్లు కుటుంబానికి, మన జనసేన కుటుంబం తరపున భరోసా ఇచ్చి, అతని ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ, కాసేపు మౌనం పాటించారు. ఎటువంటి పరిస్థితిలో అయిన మన జనసేన కుటుంబం, వాళ్లకి తోడుగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది. జనసేన తరుపున ఢిల్లీశ్వరరావు వాళ్ళు కుటుంబానికి నగదు రూపంలో 11000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడంజరిగింది. ఈకార్యక్రమంనుముందుండి నడిపించినటువంటి కొత్తకోట నాగేంద్ర గారికి మరియు వాళ్ల కుటుంబానికి అండగా ఉండటానికి సపోర్ట్ చేసినటువంటి జనసైనికులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో అంపిలి. విక్రమ్, కోరుకొండ మల్లేశ్వరావు, కన్నబాబు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నివర్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను, దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఆర్థికపరమైన అండనివ్వాలి : ఈమని కిషోర్



కృష్ణా ( జనస్వరం ) : నివర్ తుఫాన్ మూలంగా రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోవడం అదే విధంగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పలు మండల్లాల్లో గల గ్రామాల్లో కూడా పంటలు తీవ్రంగా నష్టపోవడం దురదృష్టకరం అని జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ తెలిపారు. జగ్గయ్యపేట మండలంలో పలు గ్రామాల్లో నివర్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా ఆయన శనివారం తన బృందంతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయన సందర్శించిన పలు గ్రామాల్లో సుమారుగా 300 ఎకరాలకు గాను 70 నుంచి 80 లక్షల కు పైగానే ఆర్థిక నష్టం జరిగిందని ఆయన తెలిపారు. పంటలు చేతికి వచ్చే సమయంలో ప్రకృతి విపత్తులో రైతాంగం దెబ్బతిని ఈ పంట నష్టం జరిగిందని, ఈ పరిస్థితిలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, అప్పుల పాలవుతున్న రైతులకు ఈ నష్టం మరింత కుంగదీసే విధంగా ఉంది కాబట్టి పెట్టుబడి రాయితితో పాటుగా పంటల బీమాను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, రైతులని అన్ని విధాలా ఆదుకోవాలని మా అధ్యక్షుల వారి తరుపున జగ్గయ్యపేట జనసేన పార్టీ తరుపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతేడాది ఖరీఫ్, రబి పంటల నష్టానికి సంబంధించి బీమా మొత్తాలు ఇప్పటికి దెబ్బతిన్న రైతులకు అందలేదు అని, ఈ విషయంలో వ్యవసాయ శాఖ తగిన విధంగా స్పందించాలని ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తుల వలన ఈ ఏడాది పంటలు కోల్పోయిన రైతులకు అన్ని అన్ని పంటలకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందచేస్తే వ్యవసాయం చేసేవారికి ధీమా కలుగుతుందని ఆయన తెలిపారు.

## ఆత్మకూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న గ్రామాలను, పంటపొలాలను పరిశీలించిన ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



నెల్లూరు ( జనస్వరం ) : తుఫాన్ కారణంగా ఆత్మకూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న గ్రామాలను, పంటపొలాలను ఈరోజు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సందర్శించడం జరిగింది. గతంలో 2001వ సంవత్సరంలో పెన్నానదికి 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. అప్పుడు కూడా ఈ స్థాయిలో గ్రామాలు ముంపునకు గురై పంట నష్టం జరగలేదు. అప్పటికీ ఇప్పటికీ సాంకేతిక పరిజ్ఞానంలో ఎంతో ముందు ఉండి తుఫాను తీవ్రత మరియు జరగబోయే నష్టం ముందుగానే తెలుసుకునే వీలు, పాలకులకు మరియు అధికార యంత్రాంగానికి ఉంది. ఇంతటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండి కూడా, 2001 సంవత్సరం కన్నా తక్కువగా, నేడు సుమారు 4 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పటికీ కనీవినీ ఎరుగని రీతిలో అటు గ్రామాలు ముంపునకు గురై, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురి కావడమే కాకుండా, కొన్ని వేల ఎకరాల పంట నష్టం వాటిల్లింది. కేవలం పాలకులకు, అధికారులకు ముందుచూపు లేకపోవడమే. వీటికి సంబంధించిన వివరాల్లోకి వెళితే ప్రతి సంవత్సరం జనవరి,ఫిబ్రవరి నెలలో సంగం ఆనకట్ట మీద ఇసుక బస్తాలను ఉంచి ఆనకట్ట ఎత్తును తాత్కాలికంగా పెంచుతారు. నవంబర్, డిసెంబర్ మాసాలలో నెల్లూరుకు తుఫాను గండం పొంచి ఉంటుంది, అని తెలిసి కూడా ఈ సంవత్సరం నవంబర్ మొదటివారం లోనే కట్ట ఎత్తును సుమారు ఎనిమిది అడుగుల వరకూ పెంచారు. ఫలితంగా వరద నీరు సహజంగా కిందకి పోయే వీలు లేక, అటు పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల్లోనికి మరయు పంట పొలాల్లో లోనికి చొచ్చుకొని వచ్చిందని, రైతాంగానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు

## కడప నగరంలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జనసేన కడప ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్



కడప ( జనస్వరం ) : ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని 500 మందికి భోజన సదుపాయం కల్గించిన సుంకర శ్రీనివాస్ గారు. వైసీపీ నేతలకు సంబరాల పై ఉన్నంత ప్రేమ ప్రజా సమస్యల పై లేదని ఆయన ధ్వజమెత్తారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. బుగ్గవంక రక్షణ గోడ నిర్మించి ఉంటే ఇంత ఆస్తి నష్టం జరిగేది కాదు. వైసీపీ నేతలు మాటలకే పరిమితం అయ్యారు. ముందస్తు హెచ్చరికలు లేకుండా గేట్లు లిఫ్ట్ చేయడం వల్లే కొన్ని ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. తుఫాను చర్యల్లో అధికారులు, వైసీపీ నేతలు పూర్తిగా విఫలం అయ్యారు. నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి లేని పక్షంలో జనసేన ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం అవుతుంది. ముంపు ప్రాంతాల్లో కనీస సహాయక చర్యలు చేపట్టలేదు. ముంపు ప్రాంతాల్లో నష్ట పోయిన వారందరికీ 20 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి. కొంత మంది ఇళ్ళు కూలిపోయి పూర్తిగా రోడ్డున పడ్డారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మాలేశివ, సుంకర ప్రసాద్, మల్లి, సాయి లోకేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వ నమోదు & బహిరంగ సభ

సుందరపూ విజయకుమార్ గారు, రాష్ట్ర PAC సభ్యులు శ్రీ కోన తాతారావు గారు, మన్యం వీరుడు వన్నెం రెడ్డి సతీష్ కుమార్ గారు పాల్గొన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం కోరే గొప్ప నాయకుని బాటలో నడిచే ప్రతి కార్యకర్త సమస్యల కోసం వాటి పరిష్కారమార్గం కోసం మాత్రమే పనిచేస్తున్నారని ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకొని బలమైన సంకల్పంతో ముందుకు పోతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలతో మమేకమై రాబోయే రోజుల్లో యువశక్తి సత్తా చాటేల కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన 60వ వార్డ్ అభ్యర్థి చంద్ర మౌళి గారు, మరియు జనసైనికులు, P.R.G గ్రూప్ సభ్యులు సత్తిబాబు, అప్పారావు, రమేష్, Team J.C.F సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, రామచంద్ర కళ, దుంగా దెవెన్ రాజు, సాయిరాం, ధర్మేంద్ర, వీరేంద్ర, స్వరూప్, హర్ష, కనకరాజు, రౌతు గోవింద్, మజ్జి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని రైతులకు, ప్రజలకు సూచించిన మాకినీడి శేషుకుమారి



పశ్చిమగోదావరి ( జనస్వరం ) : పిఠాపురం నియోజకవర్గ ప్రజలు, రైతులు అధికవర్షాలకు అప్రమత్తంగావుండాలనిపిఠాపురంనియోజకవర్గ జనసేన ఇంచార్జి మాకినీడి శేషు కుమారి ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచూ రైతులు, ప్రజలు అధైర్య చెందవద్దని,వారికి అండగా జనసేన ఉంటుందని, రైతులకు, ప్రజలకు కలిగిన లేదా కలుగబోవు నష్టాలకు నష్టపరిహారం యిచ్చులాగున జనసేన ప్రభుత్వం పై ఒత్తిడి చేసి వారికి న్యాయం చేయుట జరుగుతుందని తెలిపారు. నివర్ తుఫాన్ ప్రభావం వల్ల అన్ని చోట్ల తీవ్రంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను ఈ క్రింద తెలిపిన సూచనలు పాటించవలసినదిగా శేషుకుమారి రైతులను కోరారు. రైతులు వీలైనంత వరకూ వరి కోత తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి. తప్పని పరిస్థితుల్లో ఒక వేళ వరి కోతలు యంత్రాలు ఉపయోగించి మాత్రమే కోతలు కోసి వెంటనే ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి టార్పాలిన్ లతో భద్ర పరుచుకోవాలని ఆమె కోరారు. ఎటువంటి పరిస్థితుల్లో మనుషుల చేత వరి కోత కోయించిరాదని, రైతన్నలు అందరూ ఈ మూడు రోజులు వరి కోత వాయిదా వేసుకోవాల్సిన తెలియచేశారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ స్తంభాలకు, దూరంగా ఉండాలని మాకినీడి శేషుకుమారి ప్రజలను కోరారు.

## రామచంద్రపురంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం



తూర్పు గోదావరి ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రామచంద్రపురం నియోజకవర్గం లో జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు PAC సభ్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు, పితాని బాలకృష్ణ గారు, ఉభయ గోదావరి జిల్లాల పార్లమెంట్ నియోజక వర్గాలు కన్వీనర్ శ్రీ మేడ గురుదత్త ప్రసాద్ గారు రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు మరియు జనసేన నాయకులు నారపరెడ్డి పార్థసారథి గారు, బుంగారాజు గారు, కోటా శ్రీనివాస రావు గారు కంచెర్ల వెంకటేశ్వరరావుగారుమరియురామచంద్రపురం నియోజకవర్గం నుండి క్రియాశీలక సభ్యత్వం నమోదు కోసం ఎంపిక చేయబడిన సభ్యులు మరియు రామచంద్రపురం నియోజకవర్గం జనసైనికుల ఆధ్వర్యంలో ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.

## శుద్ధి చేసిన నీటిని అందించండి — స్పందనలో జనసేన ఫిర్యాదు



పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలో గల ఆర్. డబ్ల్యుఎస్ స్కీము ద్వారా రక్షిత మంచినీరు గ్రామంలో సరఫరా చేయబడుచున్నది. సదరు స్కీము ఫిల్టర్ బెడ్ లో ఇసుక మార్చి చాలాకాలము అయినందున నీరు ఫిల్టర్ అవ్వకుండా నేరుగా ప్రజలకు సరఫరా కాబడుచున్నది. అందువల్ల ప్రజలు సదరు మురుగు నీరు త్రాగలేక చాలా బాధపడుచున్నారు. అలాగే కలుషిత నీరు త్రాగుట వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురగుచున్నవి. ఈ ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్చించి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించవలసినదిగా అనేకసార్లు అధికారులకు విన్నవించు కొనియున్నాము అని జనసైనికులు, వీర మహిళలు అన్నారు. కాని ఇప్పటివరకు అధికారులు తగు చర్యలు తీసుకొనుట లేదని అన్నారు. అధికారుల అలసత్వం వల్ల గ్రామంలో ప్రజలకు అనారోగ్య సమస్యలు తీవ్రమగుచున్నవి. అదేవిధంగా పెదకాపవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏటిగట్టు, గొల్లగూడెం ప్రాంతాల వారికి పైపుల ద్వారా నీరు సక్రమముగా సరఫరా అగుట లేదు. ఈ ప్రాంతాలకు నీరు సక్రమముగా అందించలేక పోవుట వల్ల, ప్రజలు త్రాగునీరు దొరకక ఇబ్బందిపడుచున్నారు. కావున పెదకాపవరం గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆర్. డబ్ల్యుఎస్. స్కీము. ఫిల్టర్ బెడ్ లో ఇసుక మార్పు చేయించి ప్రజలకు మంచినీరు అందించవలసినదిగా, ఏటిగట్టు గొల్లగూడెం ప్రాంతాలకు పూర్తిస్థాయిలో మంచినీరు సరఫరా చేయించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము అని జనసైనికులు మరియు వీరమహిళలు అన్నారు.

## వాడవాడలా జనసేన జెండా ఎగర వేయడమే లక్ష్యం



నెల్లూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మేధోమధన కార్యక్రమం పార్టీ ఆఫీసు నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇన్చార్జ్ మరియు రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ పొన్న మాట్లాడుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో మేధోమధన కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, పార్టీని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పటిష్ట పరచాలని పరచాల్సిన అవసరం ఉందని, వ్యక్తిత్వ నిర్మాణంతో పాటు జ్ఞానసముపార్జ తో ప్రతినిత్యం ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఉన్నత స్థితిలో నుండి ఉత్తమ స్థితికి ప్రతి ఒక్కరూ చేరుకొని బూతు స్థాయిలో కార్యకర్తలను కూడా వ్యక్తిత్వ నిర్మాణం తో పాటుగా సామాజిక సేవలో రాజకీయ సేవలో ప్రతి ఒక్కరిని కార్యోన్ముఖులు చేయవలసిన బాధ్యతను మండల కమిటీ నాయకులు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రస్తుత పాలకవర్గం ఎవరు కూడా ప్రజలను పట్టించుకోవడం లేదని స్వలాభం కోసమే, స్వప్రయోజనం కోసమే పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరికోసం ఈ పాదయాత్రలు? ఎవరిని ఉద్ధరించడానికి కోసం ఈ వ్యయప్రయాసలు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ప్రస్తుత ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం చెబుతారని తెలిపారు. నిరుపేదలను పట్టించుకోవడంమరచిపోయారనిఆవేదనవ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు విజయ్, భాస్కర్ రెడ్డి అధికార ప్రతినిధి మహేష్, ప్రధాన కార్యదర్శి దేవా, కార్య నిర్వాహక సభ్యులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మన ఊరు- మనసేన కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర జనసేన నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

పార్టీ మరింత బలోపేతం దిశగా ముందుకెళ్లాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యం గా ముందుకెళ్లాలని మండల శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కార్యక్రమంలో చైతన్య గారు సందీప్ గారు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీని గ్రామ స్థాయిలో తీసుకొని వెళ్లి గ్రామంలో ప్రధాన సమస్యలు పోరాటం చేయాలని తెలిపారు.

## విశాఖలో జనసేన ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళల ఆందోళన



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలోసబ్ కలెక్టర్‌కార్యాలయంవద్దడ్వాక్రా మహిళలు ఆందోళన నిర్వహించారు. మహిళా గ్రూపు సభ్యులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ వైయస్సార్ ఆసరా పథకం జమ కాలేదంటూ నిరసన చేపట్టారు. దీనిపై ఇప్పటికే అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేదని ఆరోపించారు. అందుకే ఆందోళన చేపట్టామని జనసేన నేతలు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందడం లేదని అన్నారు. వీటిని అమలుచేయడంలో ఆయా వాలంటీర్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా గ్రూపు సభ్యులకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టరుకు వినతిపత్రం అందించారు. అన్ని అర్హతలు ఉన్నా వైయస్సార్ ఆసరా పథకం అందలేదని ఆరోపిస్తూ విశాఖ జిల్లా చెట్టుపల్లిలో డ్వాక్రా మహిళలు ఆందోళన నిర్వహించారు. జనసేన ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకుఅందడంలేదనిజనసేననేతలుఅన్నారు.

సామాజిక సమస్యలపై స్పందించే, ప్రభుత్వాన్ని ప్రశ్నించే, వివరణాత్మకంగా రాయగల అభిరుచి మీకు ఉందా ? వాటిని జనస్వరం సంపాదకీయం నందు పాఠకులతో పంచుకోవాలని అనుకుంటున్నారా ?

అయితే మా వాట్సప్ / టెలిగ్రామ్ 9642067900 నందు సంప్రదించగలరు.

## జనసేన ప్రెస్ నోట్స్

### ప్రమాద బీమా పత్రాలను శ్రీ పవన్ కల్యాణ్ గారికి అందించిన బీమా సంస్థ ప్రతినిధులు...

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కోసం ఉద్దేశించిన ప్రమాద బీమాకు సంబంధించిన పత్రాలను యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ సంస్థ ప్రతినిధులు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారికి అందచేశారు. సోమవారం హైదరాబాద్ లో ఆ సంస్థ ప్రతినిధులు బీమా వివరాలను తెలిపారు. కార్యకర్తల యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ చేపట్టిన ఈ బృహత్ కార్యక్రమంలో బీమా సంస్థ నుంచి సంపూర్ణ సహకారం అవసరమని శ్రీ పవన్ కల్యాణ్ గారు చెప్పారు. యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ సి.సురేష్ లాల్, ప్రావిడెన్స్ ఇండియా ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ సంస్థ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యడ్ల వెంకట నరసింహరావు బీమాకు సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

జనసేన పార్టీ తొలి విడతలో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. రెండో విడతగా సోమవారం నుంచి 32 నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలైంది. క్రియాశీలక కార్యకర్తలకు ప్రమాద బీమాను కల్పించాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా ప్రతి క్రియాశీలక కార్యకర్తకు వ్యక్తిగతంగా రూ.5 లక్షల ప్రమాద బీమాను, రూ.50 వేల ఆరోగ్య బీమాను కల్పిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ వైద్యపరమైన సేవలు పొందినా ఆరోగ్య బీమా వర్తింపచేస్తారు. కార్యకర్తలకు బీమా విషయంలో ఎప్పుడూ అందుబాటులో ఉండేలా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, జిల్లాల్లోనూ తగిన సమాచారం అందించి, సహాయపడేలా తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు పార్టీ నాయకులను ఆదేశించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్యులు శ్రీ బి.మహేందర్ రెడ్డి, శ్రీ ఎ.వి. రత్నం, శ్రీ ఈవన సాంబశివ ప్రతాప్ పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ శ్రీమతి వినుత కోటా ఇంటిపై దాడి గర్హనీయం

ప్రశ్నించినవారిపై అధికార గర్వంతో దాడులకు తెగబడటం, పోలీసులతో బాధితులపైనే కేసులు వేయించడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనిపిస్తోంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వినుత కోటా ఇంటిపై ఓ యువకుడు దాడికి తెగబడి ఆ ఇంటినీ, వారి వాహనాన్ని ధ్వంసం చేస్తే పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయంగా ఉంది. దాడితో బాధితులైన శ్రీ వినుత కుటుంబంపైనే ఎదురు కేసు నమోదు చేయడం వెనక పోలీసులపై అధికార వైసీపీ నేతల ఒత్తిళ్ళు ఏ స్థాయిలో ఉన్నాయో తేటతెల్లం అవుతోంది. వాస్తవాలను పరిశీలించి చట్టప్రకారం పని చేయాల్సిన పోలీసులు వైసీపీ నాయకులు చెప్పిన విధంగా పని చేస్తే బాధితులకు న్యాయం ఎలా దొరుకుతుంది? శ్రీమతి వినుత కోటా కుటుంబంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికార పక్షం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ సందర్భంలో కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల సూచనలతోనే కొందరు పోలీసు అధికారులు పని చేసి- జనసేన నాయకులను, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడు మరోమారు బాధిత కుటుంబంపైనే కేసులుపెట్టారు. అధికార పార్టీ అప్రజాస్వామిక పద్దతుల్లో వెళ్తూ గూండాయిజానికి పాల్పడితే జనసేన మౌనంగా ఉండదు. కచ్చితంగా నిలదీసి ప్రశ్నిస్తుంది అని పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

### నివర్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థికపరమైన అండనివ్వాలి

నివర్ తుపాన్ మూలంగా రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోవడం దురదృష్టకరం. క్షేత్ర స్థాయి నుంచి వస్తున్న 'సమాచారం ప్రకారం చూస్తుంటే సుమారు రూ. వెయ్యి కోట్ల మేర పంట నష్టం కలిగినట్లు తెలిసింది. పంటలు చేతికి వచ్చే సమయంలో ప్రకృతి విపత్తుతో రైతాంగం దెబ్బ తింది. నెల్లూరు, చిత్తూరు, కడప, కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో రైతులకు ఏమీ మిగిలే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితిలో రైతులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. అప్పుల పాలైపోతున్న రైతులను మరింత కుంగదీసే విధంగా ఈ నష్టాలు ఉన్నాయి. కాబట్టి పెట్టుబడి రాయితీతోపాటు పంటల బీమాను సకాలంలో అందించడం చాలా అవసరం. గతేడాది ఖరీఫ్, రబీ పంటల నష్టానికి సంబంధించిన బీమా మొత్తాలు ఇప్పటికీ దెబ్బ తిన్న రైతులకు అందలేదు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ తగిన విధంగా స్పందించాలి. నివర్ తుపాన్ కంటే ముందు భారీ వర్షాలు, వరదల మూలంగా రైతాంగం నష్టపోయింది. ఇప్పుడు నివర్ మరింత దెబ్బ తీసింది. ప్రకృతి విపత్తుల వల్ల ఈ యేడాది పంటలు కోల్పోయిన రైతులకు అన్ని పంటలకూ విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందచేస్తే వ్యవసాయం చేసేవారికి ధీమా కలుగుతుంది. నివర్ తుపాన్ మూలంగా ఇళ్ళల్లోకి నీళ్ళు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. నిరాశ్రయులుగా మిగిలిన వారిని తక్షణమే ఆదుకొనేచర్యలను ప్రభుత్వం చేపట్టి బాధితులకు ఉపశమనం కలిగించాలి. కరోనా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కరోనాతోపాటు ఇతర వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ హెచ్చరికల ప్రకారం రాబోయే కొద్ది రోజుల్లో మరో తుపాన్ పొంచి ఉందని తెలుస్తోంది. ప్రజలను ముందుగా అప్రమత్తం చేసే చర్యల్లో జనసైనికులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వాలు కూడా రైతులను తక్షణమే ఆదుకోవాలని, అలాగే వారికి తక్షణ సహాయం అందించాలని కోరుకుంటున్నాను.

### ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనే ఉండాలనేది బీజేపీ - జనసేన నిర్ణయం.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోనే ఉండాలి అనేది బీజేపీ - జనసేన నిర్ణయం అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. రాజధానిలో చివరి రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు. బుధవారం సాయంత్రం ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జె.పి. నడ్డా గారితో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సమావేశమయ్యారు. గంటసేపు సాగిన ఈ ప్రత్యేక భేటీలో రాష్ట్రంలో చోటు చేసుకొంటున్న పరిణామాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. జి.హెచ్.ఎం.సి. ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చినందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శ్రీ నడ్డా గారు కృతజ్ఞతలు తెలిపారు.

భేటీ అనంతరం విలేకర్లతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "శ్రీ నడ్డా గారి ఆహ్వానం మేరకు ఈ సమావేశానికి వచ్చాము. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలను బీజేపీ జాతీయ అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లాం. పోలవరం ప్రాజెక్టు, అమరావతి ఉద్యమంపై చర్చించాం. బీజేపీ, జనసేన కూటమి చివరి రాజధాని రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది. ఇవి నా మాటలు కాదు శ్రీ నడ్డా గారి నోటి నుంచి వచ్చిన మాటలివి. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని శ్రీ నడ్డా గారి దృష్టిలో ఉంచాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పి సమస్యాత్మకంగా ఉంది. దేవాలయాలను అపవిత్రం చేయడంతోపాటు, దేవతా విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు. రథాలు దగ్ధం చేశారు. ఈ పరిణామాలను వివరించాం. తిరుపతి ఉపఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలి? ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలా అనేది త్వరలో వెల్లడిస్తాం. ఈ అంశంపై సంయుక్త కమిటీ వేసి... కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకుంటాయి" అన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "పోలవరం ప్రాజెక్టు, అమరావతి విషయంలో కేంద్రం చాలా స్పష్టతతో ఉంది. పోలవరం జాతీయ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరాం. సానుకూలంగా స్పందించి విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భరోసా కల్పించండని మాతో చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులు పూర్తి చేయాలిగానీ... నాయకులకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులు చేయకూడదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కొన్ని కార్యక్రమాలు గురించి వివరాలు సేకరించే బాధ్యత కేంద్రానికి ఉంది. కాబట్టి ఆ వివరాలను సేకరించే పనిలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే రాజధానిగా ఉండాలని, ఇదే మా నిర్ణయమని శ్రీ నడ్డా గారు చెప్పారు. రాజధాని అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నా.. ఇష్టానుసారం మార్చేస్తాం అంటే కుదరదని తెలిపారు. రాజధాని ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు బీజేపీ, జనసేన పార్టీలు కలిసి పోరాటం చేస్తాయి ఆ భరోసా రైతులకు ఇవ్వండి అని చెప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి అనేది మా పార్టీ స్టాండ్. రాజధానిలో రైతుల పక్షాన పోరాడాలని నిర్ణయించింది. అదే విధంగా బీజేపీ నాయకులు జనవరి 11న రైతుల పక్షాన పోరాడాలని తీర్మానం చేశారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజలను మోసగించే విధంగా రాజధాని మార్చకూడదు. దీనిపై కలిసి పోరాడాలని నిర్ణయించాం" అన్నారు.

## జనసైనిక్ పంచ్

**శ్రీ ( జనసైనికుడు )**

» దొర ఏం చెప్పినా మన మంచికే రెచ్చగొట్టే మాటలకు లొంగకుండా ఆలోచించండి.
» కరోనాని 5000 కోట్లతో తరిమి కొట్టింది ఎవరు?
» నాలా కబ్జాలు తొలగించి వరదలు రాకుండా కాపాడింది ఎవరు?
» కరీంనగర్ని లండన్ చేసింది ఎవరు?
» వరంగల్ని వాషింగ్టన్ చేసింది ఎవరు?

### దేవాదాయ ఆస్తుల జోలికి వెళ్లకుండా పటిష్ట చట్టాలు చేయాలి

దేవాదాయ ఆస్తులను అమ్మేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే భక్తుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం విషయంలో మరోమారు రుజువైంది. మఠానికి చెందిన 208 ఎకరాల భూముల వేలాన్ని తాత్కాలికంగా నిలిపి వేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అందులో భాగమే. నిలుపుదల తాత్కాలికంగానైనా చేయడం స్వాగతించాలి. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తుల అమ్మకం, శ్రీవారి సొమ్మును ప్రభుత్వ బాండ్ల రూపంలో మళ్లించాలనే నిర్ణయాలు కూడా భక్తుల నుంచి వచ్చిన నిరసనల వల్లే ప్రభుత్వం వెనక్కి వెళ్ళింది. పాలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు, ఇతర ఆస్తులను అమ్మేసుకొనే అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు అవసరం. టిటిడి ఆస్తులు అమ్మాలనుకొన్నప్పుడో, మఠం భూములు వేలం సమయంలోనో భక్తులు నిరసన తెలుపగానే నిలిపివేస్తాం అంటూ తాత్కాలిక ప్రకటనలతో సరిపెట్టడం కాదు... శాశ్వత చర్యలు కావాలి. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న అన్ని ఆలయాలు, ధర్మ సత్రాలు, మఠాలకు చెందిన భూములు, ఇతర స్థిరాస్తులకు ప్రభుత్వం కేవలం ధర్మకర్తగానే వ్యవహరిస్తూ సంరక్షణ బాధ్యతకే పరిమితం చేసేలా ఆ చట్టం ఉండాలి. సదరు ఆస్తులను అమ్ముకొనే అధికారం పాలకులకు ఉండకూడదు. ఆస్తులను పరిరక్షించలేకపోతున్నాం అనే ప్రభుత్వ వాదనలో పస లేదు. రెవెన్యూ, పోలీస్... ఇలా అన్ని శాఖలు ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయి. అలాంటప్పుడు ప్రభుత్వం దేవుడి మాన్యాలను ఎందుకు కాపాడలేకపోతోంది? పాలకుల జోక్యంతోనే ఆ మాన్యాలకు రక్షణ లేకుండా పోతోందా? అనే ప్రశ్నలు అందరిలోనూ ఉన్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆస్తులను కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే తాత్కాలిక నిలుపుదల లాంటి ప్రకటనలకు పరిమితం కాకుండా ఆస్తులు అమ్మే వీలు లేకుండా చట్టం చేయాలి. శ్రీ జగన్ రెడ్డి గారి ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

## నివర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : జనసేన నాయకులు మైలేరీ మల్లయ్య



కర్నూలు ( జనస్వరం ) : ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో గత మూడు రోజులుగ నివర్ తుఫాన్ వల్ల చేతికి వచ్చిన వరి, అరటి, మినుము, మొక్కజొన్న పంటలు నీటి పాలు కావటం జరిగింది. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు 20,000/ చెల్లించాలని ఆళ్ళగడ్డ జనసేన పార్టీ నాయకుడు మైలేరి మల్లయ్య డిమాండ్ చేశారు. అయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా వరి పంట దిగుబడి తగ్గిందని దానికి తోడు బస్తా వడ్లు 1,000/రేటుతో వ్యాపారస్తులు కమిషన్ దారులు సిండికేట్గ ఏర్పడి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ రైతులను నష్టాల్లో ముంచేస్తున్నారని రైతు ఎకరం వరి పండించడానికి 25,000/ పెట్టుబడి అవుతుందని అన్నారు. రైతు చేతికి 30,000/ వస్తుంది అంటే రైతు ఐదు నెలలు కష్టపడితే ఒక ఎకరాకు 5,000/ వస్తుంది. నివర్ తుఫాన్ వల్ల రైతుకు ఆ డబ్బులు కూడా రాక నష్టాలే మిగిల్చాయి. స్థానిక ఎమ్మెల్యే గారు వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి రైతుల పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్ట పరిహారాన్ని వెంటనే అందజేయాలని అలాగే కల్లాలలో తడిచి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ ఆళ్లగడ్డ జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారామ్, మహబూబ్ బాషా మద్దిలేటి, పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## జనసేనాని అడుగు జాడల్లో నడిచి పార్టీని బలోపేతం చేద్దాం : పూతలపట్టు నియోజకవర్గ జనసైనికులతో బుస్సా రాజేంద్ర ఉద్ఘాటన



చిత్తూరు ( జనస్వరం ) : జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో మనమందరం నడిచి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం అని పూతలపట్టు నియోజకవర్గ జనసైనికులతో హైకోర్టు న్యాయవాది, జనసేనపార్టీ నాయకులు బుస్సా రాజేంద్ర ఉద్ఘాటించి జనసైనికులకు మీకు అన్నిటా వెన్నంటి ఉంటామని చెప్పి మనోధైర్యాన్ని నింపారు. బంగారుపాళ్యం మండలం కేజీసత్రంలోపూతలపట్టునియోజకవర్గపరిధిలోని జనసైనికుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఐరాల నరిగన్నగారి తులసీ ప్రసాద్, చీకూరుపల్లి నెహ్రూ రాయల్ ఆధ్వర్యంలో కోవిడ్ నియమని బంధనలు అనుసరించి, తగు జాగ్రత్తలు తీసుకుని అందరూ మాస్కులు ధరించి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బుస్సారాజేంద్ర, ఆవుల శాంతమూర్తి, బుస్సా గోపాలకృష్ణ, పుంగనూరు నానబాల లోకేష్ రాయ్, విజయ్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, జనసైనికులు తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీని పటిష్టపరిచేందుకు అందరూ ఏకతాటిపైకి వచ్చి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. పలు ముఖ్యమైన నిర్ణయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి నియోజకవర్గ పరిధిలో పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ ఘాతం వ్యక్తికి అండగా జనసేన NRI ధవళ వెంకటగిరిబాబు ఆర్థిక సహాయం



శ్రీకాకుళం ( జనస్వరం ) : టెక్కలి మండలం బూరగాం పంచాయతీ పరిధిలోని మాదినివానిపేటకి చెందిన దడియాల రాంబాబును శనివారం జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు పరామర్శించారు. హైదరాబాద్ కు వలస కూలీగా వెళ్లి భవన నిర్మాణ కార్మికుడిగా దడియాల రాంబాబు రెండు నెలల క్రితం విద్యుత్ హైటెన్షన్ తీగలు తాకడంతో భవనంపై నుంచి కింద పడిపోయారు. చికిత్స అనంతరం చావుబతుకులతో పోరాడి కోలుకుంటున్న ఆ పేద కుటుంబానికి టెక్కలి కి చెందిన ఎన్ ఆర్ ఐ ధవళ వెంకటగిరిబాబు ₹5000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ నేపథ్యంలో యాదవ్, శ్రీధర్ లు రాంబాబు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు 5 వేలు నగదు మొత్తాన్ని అందజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఆ కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకనుగుణంగా ముందుకు వెళ్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సునీల్, పాసుపురెడ్డి సోమేష్, తోట శ్యాం, దారపు కిషోర్ రెడ్డి, దడియాల మోహన్, దడియాల పవన్, గేదెల దినేష్, గేదెల శేఖర్, బొడ్డేపల్లి వెంకటేష్, హనుమంతు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూర్తిగా ధగ్నం అయిన కుటుంబాలకు 100 బస్తాల సిమెంట్ మరియు ఆర్థిక సహాయం చేసిన బొలిశెట్టి శ్రీనివాస్



పశ్చిమగోదావరి ( జనస్వరం ) : తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలంలో పడమర విప్పర్రు గ్రామంలో నాలుగు ఇళ్ళు లు అగ్నిప్రమాదంలో పూర్తిగా ధగ్నం అయినవ వారి కుటుంబాలకు జనసేన ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు రూ.20,000 నగదు మరియు 100 kg లు బియ్యం, దుప్పట్లు, వస్త్రాలు నిత్యావసర వస్తువులు మరియు 100 సిమెంట్ బస్తాలు ఇవ్వడం జరిగింది. బొలిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా ఆదుకుంటానని, జనసేన పార్టీ ఆదుకోవడానికి ముందు ఉంటుందని అన్నారు. జనసేనాని స్ఫూర్తితో సేవా దృక్పథంతో నడుస్తున్నాని, అలాగే సేవా కార్యక్రమాలతో ప్రజలకు సహాయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు. శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు చేస్తున్న సహాయానికి గ్రామస్తులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలోని బాధిత కుటుంబానికి రూ.16,000 ఆర్థిక సహాయం చేసిన కర్నాటక జనసైనికులు



కర్నాటక ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ నుంచి కోలార్ కు వెలుతున్న పేద కుటుంబం ప్రమాదంలో తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అక్కడే ఉన్న వ్యక్తులు అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు సేవా సంఘం వారికి తెలియజేశారు. వెంటనే జనసేన కర్నాటక జనసైనికులు మురళి గౌడ మరియు ఆనంద్ వెళ్ళి ఆ బాధితులని పరామర్శించారు. వారికి రూ.16,000 ఆర్థిక సహాయం అందించారు. కర్నాటకలో కూడా జనసైనికులు పవన్ కళ్యాణ్ గారి బాటలో ఎవరికి ఏం అవసరం వచ్చినా అండగా ఉండేదుకు ఉన్నారని అక్కడి స్థానిక ప్రజలు అభినందించారు. కర్నాటక జనసైనికులు మాట్లాడుతూ రాష్ట్రాలు వేరైనా మాకు పవన్ కళ్యాణ్ గారు అంటే అభిమానం అని, అలాగే రాజకీయ జీవితాన్ని కూడా స్వాగతించామని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి సినిమాలు కూడ మాకు నచ్చుతాయని అన్నారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడల్లో నడవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.


జన స్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణినివినిపించాలనుకుంటున్నారా? మీనియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl